TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల బుధవారం 9 ఆగస్టు 2024 పేజీలు : 4 వెల : 2.00

## మూడో ప్రపంచ యుద్ధం తప్పదా...!




**మన వార్త** ఇజ్రాయెల్‌పై ఇరాన్, హిజ్బుల్లా సంస్థ మరో 24గంటల్లో దాడి చేసే ఛాన్స్ ఉందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ జీ7 దేశాలను హెచ్చరించినట్లు ఆక్సిస్ అనే సంస్థ నివేదించింది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధ వాతావరణాన్ని తగ్గించేందుకు ఆంటోనీ బ్లింకెన్ ఆగస్టు 4న జి 7 దేశాల విదేశాంగ మంత్రులతో మాట్లాడినట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ ఎక్స్ లో తెలిపారు. ఇజ్రాయిల్ పై జరిగే దాడులను కంట్రోల్ చేయడానికి ఇరాన్ పై ముందస్తు దాడి చేయగలదని ఇజ్రాయిల్ వార్త ఛానల్ తెలిపింది. రోజురోజుకు ఈరెండు దేశాల మధ్య దాడులు పెరిగిపోతున్నాయి. ఇరు దేశాల రక్షణ శాఖ మంత్రులు అధికారులతో చర్చలు జరుపుతున్నారు. ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు మొస్సాద్, షిన్ బెట్ ఆఫీసర్స్ తో ప్రధాని నెతన్యాహు సమావేశమైయ్యారు.

## ఎస్సారెస్పీ నుంచి నీటివుండుదల...



**మన వార్త** వానాకాలం పంటల కోసం ఎస్సారెస్పీ నుంచి బుధవారం నీటిని వదిలారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కాకతీయ కాల్వకు, నిర్మల్ ఎమ్మెల్యే, బీజేపీ శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి సరస్వతి కాల్వకు నీటిని విడుదల చేశారు. ఆన్, ఆఫ్ పద్ధతిలో నీటిని విడుదల చేయాలని ఎస్సారెస్పీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. జోన్-1 పరిధిలో జగిత్యాల జిల్లా చివరి వరకు 7 రోజులు, జోన్-2 పరిధిలో ఎల్ఎండీ వరకు 8 రోజులు నీటిని విడుదల చేయాలని భావిస్తున్నారు. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో 7.56 లక్షల ఎకరాల పంటలకు సాగు నీరందుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఎస్సారెస్పీలోకి 11,055 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. కాకతీయ కాల్వకు 2 వేలు, సరస్వతి కెనాల్‌కు 100, లక్ష్మీ కెనాల్‌కు 50, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తుండగా, నీటి ఆవిరి రూపంలో 502 క్యూసెక్కులు వృథా అవుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 1,080.7 అడుగుల నీటి మట్టం ఉంది. కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్ఈ శ్రీనివాసరావు గుప్తా, ఈఈ చక్రపాణి, డీఈఈ, టీఎస్‌జెన్‌కో అధికారులు పాల్గొన్నారు.

## జపాన్ దేశంలో భారీ భూకంపం



**మన వార్త** జపాన్ దేశంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్ పై భూకంప తీవ్రత 7.1గా నమోదయ్యింది. 25 కిలో మీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలను కూడా జారీ చేసింది. ఈ సందర్భంగా పలు సూచనలు కూడా చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలంటూ వారికి సూచించింది.

## హైదరాబాద్ లో ఛార్లెస్ స్వాబ్ టెక్నాలజీ డెవెలప్?




– డల్లాస్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందంతో కంపెనీ ప్రతినిధుల చర్చలు.

హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి (మనవార్త)

ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్వాబ్ కంపెనీ హైదరాబాద్ లో టెక్నాలజీ డెవలప్?మెంట్? సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. భారత్లోనే ఈ కంపెనీ నెలకొల్పే మొదటి సెంటర్ ఇదే కావటం విశేషం. అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు తో ఛార్లెస్ స్వాబ్ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు డెన్నిస్ హెూవార్డ్, రామ బొక్కా సారథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవెలప్?మెంట్? సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛార్లెస్ స్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుందన్నారు.

## విద్య బలోపేతానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత




**మన వార్త** ప్రభుత్వం విద్య బలోపేతానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తు కార్యక్రమాలను అమలు చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. గురువారం బాగ్ లింగంపల్లిలోని తెలంగాణ బాలోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్దబడుతుందన్నారు. అటువంటి ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కోవడం తక్కువగా భావించే పద్ధతి పోవాలని, ప్రభుత్వ పాఠశాల పిల్లలు ప్రతిభ గల పిడుగులున్నారన్నారు. ప్రభుత్వ విద్య పటిష్టతే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేశామని, డీఎస్సీ పరీక్ష నిర్వహించామని, టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చామని తెలిపారు. 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో లోపాలుంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలుంటే పోరాడి సాధించుకోవాలని, టీచర్లు సైతం నిత్య విద్యార్థుల వలె అధ్యయనం చేయాలని, టీచర్లు వృత్తి ధర్మాన్ని పాటించాలన్నారు. తమ పిల్లలకు దీటుగా సర్కారీ బడి పిల్లలను తీర్చిదిద్దాలని కోరారు. నేనూ ప్రభుత్వ బడిలోనే చదువుకున్నానని, నన్ను చూసి మా టీచర్లు సంతోష పడతారన్నారు. విద్యార్థి ఎదుగుదల టీచర్లకే సాధ్యమని స్పష్టం చేశారు. డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని, రిచ్ కల్చర్ పేరుతో తప్పుడు మార్గాలు పట్టొద్దని, సమాజం కోసం పరితపించే గుణాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల నమ్మకం నిలబెట్టుకునేలాగా విద్యార్థులు కష్టపడాలన్నారు. క్షణిక ఆనందం కోసం జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు. అనంతరం డ్రగ్స్ మహమ్మారిని అంతం చేస్తామని విద్యార్థుల చేత మంత్రి సీతక్క ప్రతిజ్ఞ చేయించారు.

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA

## తెలంగాణ సహా 9 రాష్ట్రాల్లో బైఎలక్షన్స్




రాజ్యసభలో ఖాళీ అయిన12 సీట్లకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) బుధవారం షెడ్యూల్ రిలీజ్ చేసింది. తెలంగాణలోని ఒక స్థానంతో పాటు మరో 8 రాష్ట్రాల్లోని 11 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అస్సాం, బిహార్, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, త్రిపుర రాష్ట్రాల నుంచి 10 మంది సభ్యులు ఇటీవల లోక్‌సభకు ఎన్నిక కావడం.. తెలంగాణ, ఒడిశా నుంచి ఒక్కొక్కరు తమ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఈ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఈ 12 సీట్లకు ఉప ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ రిలీజ్ చేసిన ఈసీ.. 14న నోటిఫికేషన్ రిలీజ్ చేయనున్నట్టు తెలిపింది. ఈ నెల 21 వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్టు షెడ్యూల్ లో పేర్కొంది. అస్సాం, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, త్రిపుర రాష్ట్రాల్లో నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 26 వరకు.. బిహార్, హర్యానా, రాజస్థాన్, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 27 వరకు గడువు ఇచ్చారు. అన్ని స్థానాలకు సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఫలితాలు వెల్లడించనున్నారు. కేకే రాజీనామాతో బైఎలక్షన్..రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా వ్యవహరించిన కె.కేశవ రావు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. ఆ తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి కూడా ఆయన రాజీనామా చేశారు. దీంతో తెలంగాణలో ఒక స్థానం ఖాళీ కావడంతో ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ కు సంఖ్యాబలం ఉన్న నేపథ్యంలో ఈ సీటును అధికార పార్టీ గెలుచుకునే అవకాశం ఉంది. ఈ స్థానంలో గెలుపొందే అభ్యర్థి 2026 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగనున్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న కామారెడ్డి ఎమ్మెల్యే



**వేములవాడ, ఆగస్టు 08 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఎమ్మెల్యే దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదొక్క ఆశీర్వచనము చేశారు,ఆలయ పర్యవేక్షకులు ,బి. తిరుపతిరావు శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందించారు, వీరి వెంట భాజపా రాజన్న జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్, పెన్నులు పంపిణీ



**గజ్వేల్ ఆగస్టు 8(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మద్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ వాసవి వనిత వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్స్ పరీక్ష ప్యాడ్స్ అందజేశారు అనంతరం, అంగన్వాడి విద్యార్థినీ విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని వాసవి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేయడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, కానిస్టేబుల్ కనకరాజు, బాలరాజ్, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం కాశీనాథ్, టీచర్ అనిత, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ది నవీన్,వాసవి యూత్ ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్, వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్ మర్యాల అనిత, జనరల్ సెక్రెటరీ తేరాల పద్మ,పీ ఆర్ ఓ జగ్గయ్య గారి లత, కృష్ణ వేణి,వాసవి క్లబ్ సభ్యులు కాపర్థి సంతోష్, గంగ రమేష్,ఉమేష్, కైలాస ప్రశాంత్,సిద్ధి రామచంద్రం, నితీశ్ ,గంధే సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రధాన ఉపాధ్యాయుడి పదవి విరమణ



**జహీరాబాద్, ఆగష్టు 8 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** 41 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా, ప్రధాన ఉపాధ్యాయుడిగా విద్యాబోధన చేసి పదవి విరమణ పొందిన ప్రధాన ఉపాధ్యాయుడి వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి పుగట్ నగర్ జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో ప్రధాన ఉపాధ్యాయుడిగా జెబి ఎంఎ హఫీజ్ సాహెబ్ విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా పుగట్ నగర్ ఫంక్షన్ హాల్ లో సభ నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్టియుటిఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు, సయ్యద్ సాబేర్ ఆలీ, శ్రీనివాస్ రాథోడ్, జీవన్ రాథోడ్, రమణ కుమార్ లు పాల్గొని హఫీజ్ సాబ్ ను శాలువా పూల మాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జహీరాబాద్ డివిజన్ ఉపాధ్యాయులు, పుగట్ నగర్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వచ్ఛదానం పచ్చదనం కార్యక్రమం



**వేములవాడ, ఆగస్టు 08 (మన వార్త ప్రతినిధి నందు రావు):**వేములవాడ తిప్పాపురం ప్రభుత్వ స్కూల్లో పెట్టడం జరిగింది, పై వ్యాసరచన మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ పోటీలు, వినూత్నంగా ఈ కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వామ్యాలు వార్డును పరిశుభ్రంగా ఉంచడానికి ఒక గొప్ప కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగింది,కావున ఈ కార్యక్రమాన్ని ఇదే ఆహ్వానంగా భావించి మీరు రాగలరని కోరుతున్నాం, అమ్మా-నాన్న మన వార్డులో స్వచ్ఛదనం పరిశుభ్రతలో పాల్గొనండి, మన వార్డును పరిశుభ్రంగా ఉంచండి,ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమానికి అమ్మానాన్న మీరు బాధ్యతతో మన ఇంటిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి, మాకు మీకు రోగాలు రాకుండా మన కుటుంబాన్ని మన వార్డును రక్షించండి, అంటూ పర్యావరణం పరిరక్షణ మీద 7,8 వార్డులో ఉండే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సామాజిక బాధ్యతతో చాలా చక్కగా పెయింటింగ్ వేశారు,ఇదే ఆహ్వానంగా భావించి పై అధికారులు, తోటి మిత్రులతో కలిసి గురువారం ఉదయం 11 గంటలకు ప్రతి విద్యార్థి ఇంటి వద్ద గోడకు ఈ పెయింటింగ్ ను అతికి వేసే కార్యక్రమం జరిగింది.

## ప్రమాణ స్వీకారోత్సవ ఆహ్వానం



**జహీరాబాద్, ఆగష్టు 8( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ భవనంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్‌గా యన్ గిరిధర్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించనున్న జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెల్లడించాయి. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అభిమానులు మరియు యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ఎస్‌యూఐ నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరూ హాజరుకావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ భవనం, జెహ్రా నగర్ కాలనీ, పురాణి హవేలీ, పత్తర్‌గట్టి, హైదరాబాద్ లో కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## దాచారం లో ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**గజ్వేల్ ఆగస్టు 8(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో గురువారం శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు, పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, పెద్దమ్మ తల్లి విగ్రహ దాత ఆర్యవైశ్య సీనియర్ నాయకులు కొమురవెల్లి సుధాకర్ మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని, సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని, అందరూ సంతోషంగా ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్,లయన్ దొంతుల సత్యనారాయణ, ముదిరాజ్ కులస్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిధర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన జగదీశ్వర్ రెడ్డి



**జహీరాబాద్, ఆగష్టు 8 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర సెట్విన్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న జహీరాబాద్ తాజా మాజీ ఎంపిపి ఎన్ గిరిధర్ రెడ్డికి యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జహీరాబాద్ ఎంపిపి గా గిరిధర్ రెడ్డి 5 సంవత్సరాలు ప్రజలకు ఉత్తమ సేవలు అందించారని, ప్రతిఫలంగా ఆయనను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి రాష్ట్ర స్థాయి పదవి బాధ్యులు అప్పజెప్పడం సంతోషకరమన్నారు. ఈ నెల 9 న శుక్రవారం హైదరాబాద్ లో జరిగే గిరిధర్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ సింగరేణి కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 8( మన వార్త ప్రతినిధి )** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని హైదరాబాద్ ప్రగతి భవన్లో కలిసి సింగరేణి సమస్యలను వివరించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.కొత్తగూడెం, ఇల్లందు ఏరియాల్లో నూతన భూగర్భ గనులు ఏర్పాటు చేసి ఈ ప్రాంత అస్థిత్వాన్ని కాపాడాలని బట్టిని కోరిన కూనంనేని.సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలుచేయాలని కోరిన ఎమ్మెల్యే.ప్రస్తుతం సింగరేణి క్వార్టరులో నివసించి పదవి విరమణ పొందిన కార్మికులకు వారు నివసించే క్వార్టర్లను కూల్చివేసే విధానానికి స్వస్తిచెప్పి ఆ క్వర్టర్లను వారికే కేటాయించి సొంతింటి కల నెరవేర్చాలని కోరినట్లు తెలిపారు.అతితక్కువ పెన్షన్ వచ్చే సింగరేణి మాజీ కార్మికులకు ప్రభుత్వ పెన్షన్ మంజూరి చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరిన కూనంనేని మాజీ కార్మికులకు సంస్థ ద్వారా చెల్లించే పెన్షన్ పెంచేవిధంగా కేంద్రప్రభుత్వం చొరవ తీసుకునే విధంగా ప్రతిపాదించాలని భట్టిని కోరిన ఎమ్మెల్యే.తన ప్రతిపాదనలకు సానుకూలత వ్యక్తం చేసినట్లు కూనంనేని తెలిపారు.

## నీరా ప్రాజెక్టు ప్రైవేట్ టెండర్ రద్దు చేసి కార్పొరేషన్ కు అప్పజెప్పాలి



**-రమేష్ గౌడ్ కల్లుగీత సంఘం రాష్ట్ర కార్యదర్శి**

**జహీరాబాద్, ఆగష్టు 8 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** రాష్ట్రంలో నేడు కల్లుగీత కార్మికులకు సంక్రమించిన హక్కులన్నీ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో, 1952 నుండి మొదలుకొని నేటి వరకు పొందిన హక్కులు అమర వీరుల పోరాటాల త్యాగ ఫలితమే అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం జహీరాబాద్ ఆధ్వర్యంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో అమరుల యాదిలో గీతన్న చైతన్య యాత్ర సభను స్థానిక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. సభలో పాల్గొన్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఎన్ ఆశన్న గౌడ్ లు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు 2 నుండి ఆగస్టు18 సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వరకు కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అమరుల యాదిలో గీతన్న చైతన్య యాత్రలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా జిల్లాలోని గౌడ, కల్లుగీత కార్మికులు సర్దార్ సర్వాయిపాపన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని, అమరుల స్ఫూర్తితో గీత కార్మికుల సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా కల్లుగీత కార్మిక సంఘం కృషి చేస్తుందని ఈ జిల్లాలోని గీత కార్మిక సోదరి, సోదరులందరూ కల్లుగీత కార్మిక సంఘం ఉద్యమంలో రాజకీయాలకతీతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మురళి మురళీకృష్ణ గౌడ్, గీత పారిశ్రామి సహకార సంఘం జహీరాబాద్ సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, జైగౌడ సంఘం జిల్లా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, హనుమా గౌడ్, జై గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్ గౌడ్, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజన్న గౌడ్, నాయకులు, కృష్ణ గౌడ్, నాగరాజు గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ గౌడ్, డివిజన్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మన్న గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ వరద బాధితుల సహాయార్థమై సిఐటీయు ఆధ్వర్యంలో విరాళాల కార్యక్రమం



**వేములవాడ, ఆగస్టు 08 (మన వార్త ప్రతినిధి నందు రావు):** బోయిన్పల్లి మండల కేంద్రంలో కేరళ వరద బాధితుల సహా యార్థం విరాళాల సేకరణ చేపట్టడం జరిగింది. గత వారం రోజుల క్రితం వరదల బీభత్సం వల్ల కేరళ రాష్ట్రంలో పెద్ద ఎత్తున దాదాపు 400 మంది పైగా దుర్మరణం పాలైనారు. ఈ సందర్భంలో కేంద్ర సిపిఎం పార్టీ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా వరద బాధితులను ఆదుకోవడానికి యావత్ ప్రజానీకం వారికి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉన్న సందర్భంలో రాజకీయాలకి అతీతంగా మన వంతు తోడ్పాటు అందించాలన్న ఒక సదుద్దేశంతో ఈ విరాళాల కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి సందర్భంగా మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ భారతీయ పౌరుడిగా కేరళ రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది కాబట్టి, ఆ దిశగా పౌర సమాజం మీకు తోచిన కాడికి మీ వంతు విరాళం అందించాలని మండల సిపిఎం పార్టీ పక్షాన, పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల సిఐటియు కన్వీనర్, గురజాల శ్రీధర్, మరియు బోయిన్పల్లి హమాలి సంఘం కార్మికులు పొత్తూరి నరసయ్య, దాసరి జగన్, దాసరి అంజయ్య, చంద్రగిరి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగంపేట లో సియం సహాయ నిధుల చెక్కుల పంపిణీ



**(గంభీరావుపేట ఆగస్టు 8 మన వార్త ప్రతినిది)**
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి హమీద్ ఆధ్వర్యంలో నాగంపేట గ్రామ బంజారా తండాకు చెందిన టి కమల సియం సహాయ నిధికి సంబంధించిన చెక్కును అందజేయడం జరిగింది, ఇ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత పదేండ్ల కెసిఆర్ పాలనలో నిరుపేదలను పట్టించుకున్న నాథుడే లెకుండె అలాంటి దొర అహంకారాన్ని పార్టీ ఏలువడిని గమనించిన రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడి, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు నాంది పలికారు, కాంగ్రెస్ పార్టీ మాట తప్పని మడమ తిప్పని ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీ పథకాలు ఒకపక్క అమలు చేస్తూ ఇలాంటి బడుగు బలహీన నిరుపేదలకు అండగా నెనున్నా అంటు భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి అభివృద్ధి దాత కెకె మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు హమీద్ తెలిపారు, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నిరుపేద కుటుంబాలకు వెన్నుదన్నుగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అంతేకాకుండా ఎవరికైనా ఆపద వచ్చిన వెంటనే ఆదుకొవడానికి ముందు వరుసలో ఉండి పనిచేస్తున్న సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ అన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ సందర్భంగా బీసీ అధికార ప్రతినిధి పర్శహేన్మండ్లు మాట్లాడుతూ, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ నిధుల కోసం దరఖాస్తు చేసుకుంటే అట్టి సీఎం ఫండ్స్ ను దోచుకున్న పాలన టిఆర్ఎస్ ప్రభుత్వానిది, అంటు ఘాటుగా విమర్శించారు,కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఏడు నెలల్లోనే ఎన్నో అభివృద్ధి పనులు ఎన్నో సంక్షేమాలను ఈ రాష్ట్ర ప్రజల ముందు పెడుతుంటే అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తా ఉన్నారు, ఇ సందర్భంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు,ఇట్టి కారి క్రమానికి గంభీరావుపేట మండల అధ్యక్షులు ఎండి హమీద్ జిల్లా ఉపాధ్యక్షులు కొమురిశెట్టి గతిరుపతి ప్రధాన కార్యదర్శి, మూల రాంచెంద్రారెడ్డి ,బిసి అదికార ప్రతినిధి పర్శహేన్మండ్లు నాగంపేట గ్రామ శాఖ సంతోష్, మాజి ఎంపిటిసి పర్శరాములు, మరియు నాగభూషణం, మాజి సర్పంచ్ ,అక్కపెల్లి బాలయ్య, భూమ రాజం, సోషల్ మీడియా గౌరీ శంకర్,పిట్ల వెంకన్న, జంగం రాజులు బంగ్లా రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్ కొక్కురాజం గణేష్ మరియు తదీతరులు పాల్గొన్నారు

## అల్గోల్ పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం




**జహీరాబాద్, ఆగష్టు 8(మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం అల్గోల్ పాఠశాలలో చేపట్టారు. జహీరాబాద్ ఎంఈఓ ప్రత్యేక అధికారి బస్వరాజు ముఖ్య అతిథిగా పాల్గొని యంపిపి అల్గోల్, జడ్పీహెచ్ఎస్ అల్గోల్ ఉన్నత పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమా రాణి, సిబ్బంది, ప్రైమరీ స్కూల్ హెచ్ఎమ్ ప్రదీప్ , పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ఫీల్డ్ అసిస్ట్ రాము, పంచాయతీ కార్యదర్శి వసంత తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించండి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 8( మన వార్తా ప్రతినిధి )**
కొత్తగూడెం: విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు రోగాల భారినపడే పరిస్థితులు నెలకొనడంతో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మున్సిపల్, పంచాయతిరాజ్ శాఖల అధికారులను ఆదేశించారు. పరిశుద్ధ్య నిర్వహణపై అలసత్వం వహిస్తే సహించేదిలేదని, అవసరమైతే పారిశుద్ధ్య సిబ్బంది సంఖ్యను పెంచి పనులు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిత్యం అందిబాటులో ఉండాలని, విషజ్వరాలు ప్రభలే ప్రాంతాలు, గ్రామాలు గుర్తించి తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా పరిస్థితిని అదుపులోకి తేవాలన్నారు. మున్సిపల్, పంచాయతి రాజ్ శాఖలతోపాటు వైద్య ఆరోగ్య శాఖా అధికారులు, సిబ్బంది ప్రజా క్షేత్రాల్లో వుండి సేవలు అందించాలన్నారు. వర్షాలు, వరదల కారణంగా నిర్వాసితులుగా మారె పేదలకు యుద్ధప్రాతిపదికన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని, అందుకోసం ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా ఉపేక్షించేదిలేదన్నారు.

## భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండలశాఖ ఆధ్వర్యంలో దళిత మోర్చా



**గంభీరావుపేట ఆగస్టు 8 మన వార్త ప్రతినిధి**
రాష్ట్ర అధ్యక్షులు కోండేటి శ్రీధర్ , ఎక్స్ ఎమ్మెల్యేగారి పిలుపు మేరకు గంభీరావుపేట మండల కేంద్రంలో %వీ=ా% కార్యాలయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చేవేళ్ల సభలో సీఎం రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులకు ఇచ్చిన హామీలను నేరవేర్చుతామని చెప్పి అధికారంలోకి వచ్చి 7 నెలలు అవుతున్నా కూడా దళితులకు ఆర్థిక ప్రణాళికలో నిధులు కేటాయించకపోవటాన్ని నిరసిస్తూ దళితులకు ఇచ్చిన హామీలు అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల రూపాయల అర్థిక చేయుత,దళితులకు శాశ్వత ఇంటి నిర్మాణం కోసం 5లక్షల రుపాయాలు, హాస్టల్స్ పున్నార్మాణానికి నిధులు కేటాయించాలని, కార్పోరేషన్ ద్వారా ఉపాధి కల్పనకై 1000కోట్లు నిధులు కేటాయించాలని %ంషె% లకు ఇచ్చిన హామీలను నెలవేర్చలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలియజేస్తూ మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈరోజు కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మహేష్ యాదవ్, కృష్ణకాంత్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు రాజిరెడ్డి,ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, నర్సింలు , కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్,సర్వోత్తం,దేవయ్య, ప్రశాంత్ రావు, బీజేవైఎం నాయకులు దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## జాలిగామ లో ఘనంగా వన మహోత్సవం



**గజ్వేల్ ఎమ్మెల్యే 8(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో గురువారం వనమహోత్సవంలో భాగంగా ఇంటింటికి చెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఏ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహదపడతాయని, నేటి మొక్కలే రేపటి వృక్షాలుగా మారి పర్యావరణ పరిరక్షణకు పాటుపడతాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే విధంగా కృషి చేయాలని వర్షాకాలంలో మొక్కలు నాటితే ప్రయోజనం ఉంటుందని అన్నారు

## కొత్తగూడెం మున్సిపాలిటీ స్వచ్ఛదనం పచ్చదనం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 8( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకొత్తగూడెం మున్సిపాలిటీ 28వ వార్డు స్వచ్ఛతనం- పచ్చదనం డోర్ టు డోర్ విజిటింగ్ పరిసరాల పరిశుభ్రత మరియు నీటి శుభ్రత మరియు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ ఆమని అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఓ. దామోదర్

**గజ్వేల్ ఆగస్టు 8(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
మర్కుక్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా ఓ. దామోదర్, పదవీ బాధ్యతలు చేపట్టిన తదానంతరం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., మేడమ్ గారిని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేడమ్ గారు అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

## గౌరారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బి. కరుణాకర్ రెడ్డి




**గజ్వేల్ ఆగస్టు 8(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గౌరారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా బి. కరుణాకర్ రెడ్డి, పదవీ బాధ్యతలు చేపట్టిన తదానంతరం ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., మేడమ్ గారిని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేడమ్ గారు అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

# ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు



**హన్మకొండ ఆగస్టు 8 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ) :** కాలేజీల్లో విద్యార్థులు ర్యాగింగ్ లాంటి విష సంస్కృతికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు.నూతనముగా ఉన్నత విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ కళాశాలలో ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయాలనే లక్ష్యంతో ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ఓ ప్రకటన చేశారు.విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కళాశాల విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు అని కాకుండా సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూజూనియర్లకుమార్గదర్శకంగా ఉండాలన్నారు.ర్యాగింగ్ అనేది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని.ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు,ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకోబడుతాయాన్ని ఆయన తెలిపారు.

## మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వంనీ ఒత్తిడి చేస్తున్న



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 8( మన వార్త ప్రతినిధి )**
**-అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తునను.**
ప్రజలతో ఎమ్మెల్యే ముఖాముఖికి విశేష స్పందన.ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, వి పద్మజ, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు ఇట్టి వెంకట్రావు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, ముత్యాల కిరణ్, ఎస్.కె లాల్ పాషా, జకరయ్య, వైఎస్ గిరి, భూక్య విజయ్, వేములపల్లి రాజశేఖర్, బానోత్ రంజిత్, బిక్కులాల్, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్, విజయ్, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, విజయ్, వీరకుమార్, మున్సిపల్, రెవెన్యూ, ఎలక్ట్రికల్, పబ్లిక్ హెల్త్ పంచాయతీరాజ్ శాఖల డి ఈ లు, ఏఈ లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండంటూ ప్రభుత్వాన్నివేడుకుంటున్నసోదరులు



**గజ్వేల్ ఆగస్టు 8(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ మండలం సింగాటం గ్రామానికి చెందిన ముగ్గురు సోదరులు మహేష్, సురేష్, వెంకటేష్ న్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ నాన్న అయినటువంటి నర్సింలు 7 ఎకరాల 18 గుంటల భూమి కలిగి ఉన్నారని మాకు వంశపారపర్యంగా ఈ భూమి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. కొన్ని రోజుల క్రితం ఈ భూమిలో నుండి కాలువకు 3-38 గుంటలు పోయిందని మిగతా భూమిలో గత కొన్ని నెలల నుంచి మా యొక్క భూమి నుండి ఒక ఎకరం భూమిని మా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఏర్ల లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి ఇరువురు కలిసి మా భూమి ఆక్రమించుకొని మాపై దౌర్జన్యానికి దిగారు అన్నారు. మా అన్నదమ్ముల పై గొడవకు దిగి మమ్మల్ని చాలా సార్లు కొట్టడం జరిగిందన్నారు. వెంటనే మేము స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయడం జరిగింది పోలీస్ వారు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడతామన్నారు. కానీ లక్ష్మారెడ్డి రాజశేఖర్ రెడ్డి మాభూమి పై మళ్ళీ దౌర్జన్యంగా వచ్చి మా భూమి అని మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. మా గ్రామంలో ఇంటికి వెళ్లి మా అమ్మ నాన్నల పై కూడా దాడికి దిగి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. మా యొక్క సమస్య పట్టించుకోవాలని విలేకరుల సమావేశంలో తెలపడం జరిగిందన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 8( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాలు అత్యవసర సమావేశం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబందల సంఘాల కొత్తగూడెం టౌన్ ఇన్చార్జి దాసరి శ్రీనివాస్ మాదిగ అధ్యక్ష సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ మాట్లాడుతూ ఈనెల 13న ఎస్సీ వర్గీకరణ విజయాన్ని జాతికి అంకితం చేయడం చేయడానికి ఢిల్లీ నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేస్తున్న గా శ్రీ మందకృష్ణ మాదిగ కి జాతి తరపున ఉద్యమం నమస్కారాలతో స్వాగతం పలుకుతూ లక్షలాదిమంది మాదిగల డబ్బు దరువులతో హైదరాబాద్ నడిబొడ్డున ధరణి దద్దరిల్లే విధంగా మాదిగల డప్పుల తో రావాలని ఎస్సీలను ఏ బి సి డి లు సుప్రీంకోర్టు ధర్మం వైపు నిలబడి అధర్మ వాదులను ఓడించింది వారికి ఏడుగురు ధర్మాసనముకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల తరపున ఉద్యమ నమసులు తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి సోమయ్య మాదిగ జిల్లా కోకన్వీనర్ వంగూరి రామ్మూర్తి మాదిగ సీనియర్ నాయకులు చెంగల గురునాథం మాదిగ ఇసంపల్లి కృష్ణ మాదిగ విద్యార్థి సంఘం దాసరి సారథి మాదిగ వెంకటేశ్వర్లు మాదిగ చాపల మడుగు వెంకటేశ్వర్లు మాదిగ అలవాల రాజా మాదిగ కొప్పుల తిరుపతి మాదిగ బోయల వెంకటేశ్వర్లు మాదిగ మల్లెపోవు వెంకటేశ్వర్లు మాదిగ కాకటి బాబు మాదిగ యువ నాయకుడు మేక లతా నడిపింటి నరసింహారావు మాదిగ మెంతన ప్రభాకర్ మాదిగ మహాజన మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ మేకల లత గందెల మరియమ్మ తదితరులు పాల్గొన్నారు మీ నల్లగట్ల వెంకన్న మాదిగఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధం సంఘాల జిల్లా కన్వీనర్.

# పారిశుద్ధ్యంలో ప్రజలూ భాగస్వాములే



**-స్వచ్ఛదనం పచ్చదనం నిరంతర ప్రక్రియగా కొనసాగాలి**
**-గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**
**శేరిలింగంపల్లి, ఆగస్టు 8 (మన వార్త ప్రతినిధి ప్రదీప్ కుమార్ )**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో జి.హెచ్.ఎం.సి ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నాలాల వ్యర్థాల తొలగింపు కార్యక్రమాన్ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు పరిసరాలను పరిశుభ్రం చేయడం కేవలం ప్రభుత్వ కార్యక్రమం గానే భావించవద్దని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుంటే పచ్చదనం స్వచ్ఛదనం కల సహకారం అవుతుందని కార్పొరేటర్ అన్నారు కొద్ది రోజులకు కార్యక్రమాన్ని పరిమితం చేయడం వల్ల ఆశించిన లక్ష్యాలకు చేరుకోలేమని నిత్య ప్రక్రియగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని తెలిపారు.కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు,సామాజిక వేత్తలు అందరి సమిష్టి కృషి తో బస్తీలు,కాలనీలు ఆదర్శవంతమైన, సుందరవనంగా తీర్చిదిద్దడానికి ఎంతో ఉపయోగపడుతుందని అందరి సమిష్టి కృషి తో అందరి భాగస్వామ్యంతో మన ప్రాంతా లను అభివృద్ధి పరుచుకోవాలని అదేవిధంగా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మరియు నీటి నిల్వ డ్రమ్ములు తరచుగా నీళ్లు తీసేసి శుభ్రం చేసుకొని వాడుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధులు.

## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం గడువు ఈ నెల 12 వరకు పొడిగింపు



**-సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి**
**-మంచిర్యాల్ ఆగస్టు 08 (మన వార్త ప్రతినిధి)**
సింగరేణి కాలరీన్ సామాజిక బాధ్యతతో చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం గడువును ఈ నెల 12 తేదీ వరకు పొడిగించినట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటన ఇందులో తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువత సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధిస్తే సింగరేణి తరపున రూ.లక్ష ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా గత నెల 20వ తేదీన ఈ పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 6వ తేదీ వరకు గడువు విధించడం జరిగింది. అయితే గడువు పొడగించాల్సిందిగా అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12 వ తేదీకు పెంచినట్లు ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సింగరేణి వెబ్సైట్ ను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మాదిగ జర్నలిస్ట్ ల ఫోరమ్ మండల కమిటీ ఎన్నిక



**హసన్ పర్తి ఆగస్టు 8 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల మాదిగ జర్నలిస్ట్ ల ఫోరమ్ (ఎంజెఎఫ్) నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు గురువారం హసన్ పర్తి మండల ఎంపిడిఓ కార్యాలయం నందు మండలంలో గల మాదిగ జర్నలిస్ట్ లు సమావేశం ఏర్పాటు చేసుకొని మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా సందెల రాజు మాదిగ,ప్రధాన కార్యదర్శిగా రామంచ మధుకర్,మండల ఉపాధ్యక్షులుగా రేణికుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ,కోశాధికారిగా బొక్క రాజు మాదిగ, మండల సహాయ కార్యదర్శిగా కోడెపాక శ్రీకాంత్ మాదిగ, మండల గౌరవ అధ్యక్షులుగా సింగారపు బాబు మాదిగ, గౌరవ సలహాదారులుగా రాజారపు బిక్షపతి మాదిగ, సందెల కిషోర్ మాదిగ, నద్దునూరి బాబుమాదిగ లు ఎన్నికయ్యారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్న ఎస్సై బి రామ్మోహన్



**గంభీరావుపేట ఆగస్టు 8మనవార్త ప్రతినిధి**
పరిసరాలను ఎస్సై బి రామ్మోహన్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభ్రం చేసినారు. ఈ సందర్భంగా గంభీరావుపేట ఎస్సై బి రామ్మోహన్ గంభీరావుపేట మండల ప్రజలందరూ తమ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేసినారు.

## న్యాయవాదులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి..




**-హుజురాబాద్ బార్ అసోసియేషన్...**
**జమ్మికుంట, ఆగస్టు 08( మన వార్త ప్రతినిధి ):** జనగామ పట్టణంలో న్యాయవాద దంపంపతులపైదాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోనుకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం హుజురాబాద్ కోర్టు ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద దంపతులపై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. పోలీసుల దాడిని వ్యతిరేకిస్తూ గురు, శుక్రవారాలు న్యాయవాదులు తమ కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియన్ ప్రధాన కార్యదర్శి మట్టెల తిరుపతి,సీనియర్ న్యాయవాదులు వీరసేనారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ముక్కెర రాజు, నల్ల భూమిరెడ్డి,బండి కళాధర్,పులుగు లింగారెడ్డి, బండి రమేష్, నక్క సత్యనారాయణ, ఆకులశ్రీనివాస్, ముషం మౌనిక, విక్రం. రవితేజ, ప్రవీన్, కుమారస్వామి, మాధవి, సరిత, దివ్య, లింగమూర్తి, దేవయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## పాఠశాలలను సందర్శించిన బిఆర్ఎస్వి నాయకులు



**జమ్మికుంట, ఆగస్టు 08( మన వార్త ప్రతినిధి)** బిఆర్ఎస్వి టౌన్ అధ్యక్షులు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల మరియు విద్యోదయ పాఠశాలలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల ఎప్పుడు విద్యార్థులకు వెన్నుదండగా ఉంటామని విద్యార్థులకు మనోధైర్యం నింపడం జరిగింది దానితోపాటు విద్యార్థులు చెప్పిన పలు సమస్యలపై భవిష్యత్తులో ఆ సమస్య పరిష్కారం దిశగా కార్యక్రమాలు చేపడతామని విద్యార్థులకు హామీ ఇవ్వడం తో పాటు కెమిస్ట్రీ లెక్చర్ లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే కెమిస్ట్రీ లెక్చరర్ ను కేటాయించాలని డిమాండ్ చేశారు .విద్యోదయ పాఠశాలలో విద్యార్థులతో పలు విషయాలను చర్చించడం జరిగింది అందులో భాగంగా విద్యార్థుల నుండి అధిక ఫీసులు వసూలు చేస్తున్నారా సమయానికి క్లాసులు నిర్వహిస్తున్నారు బీఈడీ చేసిన ఉపాధ్యాయులతో బోధనాలను కొనసాగిస్తున్నారా ఆటల సమయం ఇచ్చి పీఈటీని నియమించారా లేదా హాస్టల్లో భోజన సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని విద్యార్థులను అడిగి తెలుసుకోన్నారు. విద్యార్థులకు ఎప్పుడు అండగా ఉంటామని సమస్య ఉన్న మాకు చెప్పగలరని వారికి మనోధైర్యాన్ని నింపడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు అప్పని హరీష్ వర్మ చింతల కౌశిక్ పనికారి రమేష్ రాపర్తి అరవింద్ ఓలాల శ్రీకాంత్ యారా సుమన్ వీరారపు నాగ హనుమ పసుల బన్నీ పోతన వేణి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కుటుంబాల్లో ఆర్థిక అభివృద్ధి సాధించడమే లక్ష్యం..




**-సాంప్రదాయక పంటలు కాకుండా లాభాలు చేకూర్చే పంటలు వేయాలి**
**-వ్యవసాయ అనుబంధ రంగాల అవగాహన సదస్సు లో మంత్రి పొన్నం ప్రభాకర్**
**హనుమకొండ, జూలై 8 (మానవార్త ప్రతి నిధి కోడెపాక శ్రీకాంత్ ):** రైతులు వ్యవసాయ ఆధారిత రంగాల్లో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అందిపుచ్చుకొని ఆర్థిక వృద్ధి సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రెండవ రోజు హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలంలోని మల్లారం , మూలకనూరు , ఎల్కతుర్తి మండల కేంద్రం తో పాటు జిల్లుల రైతు వేదికల వద్ద జరిగిన అవగాహన సదస్సుల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులకు సంబంధించిన అంశాలపై వివిధ విభాగాల అధికారులతో కలిసి వారికి దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తుందని ఇప్పటి వరకు లక్ష 50 వేల వరకు ఉన్న రైతులకు పూర్తయిందని వచ్చే వారం రోజుల్లో 2 లక్షల వరకు ఉన్న వారికి రుణమాఫీ పూర్తవుతుందని తెలిపారు. మరోవైపు ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్ట్ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ప్రాజెక్ట్ పెండింగ్ లో వున్నా పనులు త్వరగా పూర్తి చేయాలనీ అధికారులని సూచించారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్త పాటించాలి



**హనుమకొండ ఆగష్టు 8(మనవార్త ప్రతి నిధి కోడెపాక శ్రీకాంత్ ):** ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని, జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలు అనిపించిన వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి పరీక్షలు చేయించు కోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య పేర్కొన్నారు. గురువారం స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమం 4వ రోజు కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ధర్మసాగర్ మండలం కరుణాపురం, పెద్దపెండ్యాల ఉన్నత పాఠశాల, హన్మకొండ మండలం పోచమ్మకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్వచ్ఛతనం పచ్చదనం ప్రత్యేక అధికారి హరితతో కలిసి సందర్శించారు. పెద్ద పెండ్యాల లో నిర్వహించిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వాటి నుండి రక్షించేందుకు ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటింటి ఫివర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఆశా, అంగన్‌వాడీ, ఏ.ఎన్ఎమ్‌లు ఈ ఫివర్ సర్వేలో ఉంటారని తమ ఇంటికి వచ్చిన వారికి మీకు వున్న లక్షణాలు తెలపాలని వెంటనే ర్యాపిడ్ టెస్ట్ చేసి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. నిర్ధారణ అయినట్లయితే దగ్గరలో ఉన్న పల్లె దవఖానా, పి. హెచ్.సి, సెంటర్లల్లో చూపించుకోవాలి అని చేరుండాలి అని కోరారు.

## 12 సంవత్సర వయస్సు లోపు విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను పంపిణీ చేసిన ఆర్టీసీ డిఎం



**-పాసులు ఇవ్వడానికి ఆర్థిక సహాయం చేసిన మెడికల్ ఆఫీసర్ :డా. మధుకర్**
**హుజురాబాద్,ఆగస్టు 8(మనవార్త )** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ మరియు ప్రైమరీ పాఠశాల లో హుజురాబాద్ డిపో మేనేజర్ వి రవీంద్రనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయాలని మరియు ఆర్టీసీ బస్సు సేవలు వినియోగించుకోవాలని మరియు ఆర్టీసీ ప్రయాణం సురక్షితం అని తెలిపారు. అనంతరం చేల్పూర్ పాఠశాలలో ఆర్టీసీ తరపున ఉచిత బస్సు పాసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వీ రవీందర్ నాథ్ మరియు చెల్పూరు మెడికల్ ఆఫీసర్.ఏ మధుకర్ తన సొంత ఖర్చులతో బస్సు పాసులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ హెచ్ .ఎం అనురాధ, ప్రైమరీ స్కూల్ హెచ్ .ఎం అన్నపూర్ణ ఆర్టీసీ సిబ్బంది సారయ్య, సాయిచరణ్, ఐల్లయ్య, శ్రీకాంత్,చంద్ర మౌళి,వెంకట్ రెడ్డి ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు..




**-ఏసిపి శ్రీనివాస్ జీ...**
**జమ్మికుంట, ఆగస్టు 08( మన వార్త ప్రతినిధి):** వాహనాలు సంబందించిన అన్ని పాత్రలు కలిగి ఉండాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పట్టణ సీఐ రవి సూచించారు.జమ్మికుంట పట్టణ సీఐ రవి అధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.నంబర్ లేని, ట్రిబుల్ రైడింగ్,మైనర్ రైడింగ్,సరైన పత్రాలు లేని 60 వాహనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.సీఐ రవి వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా సీఐ వాహనదారుల తో మాట్లాడుతూ ప్రతి వాహనానికి తప్పకుండా వుండాలి నెంబర్ ప్లేట్ కనబడే విధంగా ఉండాలని నెంబర్ ప్లేట్ల పైన అనవసరమైన రాతలు రాయకూడదని వాహనదారులకు సూచించారు. దానితోపాటు మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానిపై కేసులు నమోదు చేయబడతాయని అంతేకాకుండా భారీగా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఒక్కొక్క ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణం చేస్తున్నారని ఇది చట్ట వ్యతిరేకమని,ఇకపై ఎవరైనా వాహనానికి సంబంధించిన పేపర్లు లేకుండా నెంబర్ ప్లేట్లు లేకుండా, సరైన పత్రాలు లేకుండా, ట్రిపుల్ రైడ్ చేసినా ,మైనర్లకు వాహనాలు ఇచ్చినా చట్టపరంగా తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వరగంటి రవి, ఎస్సై వివేక్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు పాటించాలి



**-మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్**
**జమ్మికుంట, ఆగస్టు 08(మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో పరిసరాల పరిశుభ్రతతో పాటు డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు పాటించాలని పట్టణ ప్రజలకు మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వార్డులలో పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉన్న చోట దోమలు వ్యాపిస్తాయని, వార్డులలో నిల్వ ఉన్న ప్రాంతాలలో నీటిని బయటకు పంపి నీరు నిల్వ ఉంచకుండా చూడాలని, వాడే ప్రతి నీటిని మూతలతో మూసివేయాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు ప్రభలకుండా జాగ్రత్త పడాలని అన్నారు. పట్టణంలో గర్ల్స్ హై స్కూల్, మోత్కులగూడెం ప్రభుత్వ పాఠశాల, ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులచే డెంగ్యూ, మలేరియా వ్యాధులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధులు ప్రభలితే తీసుకోవలసిన జాగ్రత్తలు మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ వివరించారు. వార్డులలో దోమలు రాకుండా ఉండేందుకు ఆయిల్ బాల్స్, ఫోగింగ్ చేస్తూనట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాశాఖ అధికారులు మోహన్ రెడ్డి, వైద్యులు మహెూన్నత పటేల్, మున్సిపల్ మేనేజర్ జీ రాజిరెడ్డి, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, పొనగంటి రాము, పొనగంటి శ్రీలత, పొనగంటి విజయలక్ష్మి, బిట్ల కళావతి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, సానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్స్, మెప్మా సి ఎల్ ఆర్పీలు, ఏఎన్ఎంలు, ఆర్పీలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.